తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం
02, మే, 2026

## రాజాపూర్ దుందుభి వాగులో

## అక్రమ ఇసుక తయారీని ఆపడం ఎవ్వరితరం కాదు







**రాజాపూర్, మే1(జనంసాక్షి) :** చెన్నవెళ్ళిలో 6 ఫిల్టర్ లు, తిరుమలాపూర్ శివారులో మట్టి నింపుతున్న హిటాచి, రాజాపూర్ కేజీబీవీ దగ్గర ఫిల్టర్ చేస్తున్న ట్రాక్టర్ పంపులు. రాజాపూర్ మండల కేంద్రంలో కేజీబీవీ దగ్గర దుందుభి వాగులో అడ్డు అదుపు లేకుండా పట్టపగలే మట్టిని కడిగి ఇసుక తయారు చేస్తున్న ఇసుక మాఫియాను ఎవరు అపేదెవరు అని అధికారులకు చాలెంజ్ విసురుతున్నారు. చెన్నవెళ్ళిలో హిటాచితో ఇసుక నింపుతూ దమ్ముంటే ఆపండి చూద్దాం అని అధికారులను వెక్కిరిస్తున్న ఇసుక మాఫియా. తిరుమలాపూర్ శివారులో మట్టి ని హిటాచి తో నింపి ఫిల్టర్ ఇసుక తయారీ కి తరలిస్తున్నా మైనింగ్ అధికారులకు కనిపించదు. ఎన్ని సంవత్సరాలుగా ఈ ఇసుక మాఫియా రాజాపూర్ మండల పరిధిలో కొనసాగుతున్నా ఎవరూ ఆపరు. ఎందుకంటే ఎవరు అధికారంలో ఉంటే వాల్లే ముందుండి ఇసుక మాఫియాను నడిపిస్తారు. అనేది జగమెరిగిన సత్యం. ఇక ప్రస్తుతం ఒక నాయకుడికి నెల మామూలు ఇస్తేనే ఇసుక లారీలు వాగునుండి బయటకు వెల్తావని, బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఆయనే అధికారులను కూడా మేనేజ్ చేస్తున్నాడని ఇసుక మాఫియా బాహాటంగా చెప్పడం అందరిని ఆక్షర్యానికి గురిచేస్తోంది. అందుకే ఇంత పెద్ద మొత్తంలో హిటాచిలు, జేసీబీలు, టిప్పర్లు, ట్రాక్టర్ లతో ఒక పెద్ద మైనింగ్ క్వారీని తలపించేలా ఇసుక మాఫియా నడుస్తుంది.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో మే1(జనంసాక్షి):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ30 పోలీస్ ఆక్ట్ మే 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమా లు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మిక మంత్రి ఉన్నట్టా? లేనట్టా?

**- కార్మికుల హక్కులు కాపాడలేని స్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి**



**వనపర్తి రూరల్, మే 01, (జనంసాక్షి) :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కార్మిక నాయకుడు విజయ్ కుమార్ అధ్యక్షతన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం స్థానిక రాజీవ్ చౌరస్తాలో బి.ఆర్.టి.యు కార్మిక జెండా ఎగురవేసి అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పలువురు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ..... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. నేటికి రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక మంత్రి లేకపోవడం సిగ్గుచేటైన అంశం అని దుయ్యబట్టారు. పట్టణములో ఉన్న హమాలీ, ఆటో యూనియన్, తోపుడు బండ్ల సంఘం, అన్ని సంఘాలను బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో నిరంజన్ రెడ్డి, అంతకు ముందు రావుల చంద్రశేఖరరెడ్డి ముందు ఉండి కార్మిక భవనాలు నిర్మించడం మరియు కార్మిక సమస్యలలో అండగా ఉన్నారని అందుకే బి.ఆర్.ఎస్ పార్టీకి కార్మిక సంఘాలు అండగా నిలిచినాయి అని అన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్మిక సంఘాలు స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గులాం ఖాదర్ ఖాన్, బాలస్వామి, నందిమల్ల. రమేష్, మహేశ్వర్ రెడ్డి, సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, ఇమ్రాన్, హారీఫ్, అస్లాం, స్టార్.రహీమ్, జె.శ్రీనివాసులు, సూర్యవంశం.సత్యం, కుముని కుమార్, ముద్దుసార్, కరుణాకర్, రామకృష్ణ, తాత రాములు, నాగ శేషీ, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## పేదల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి భరోసా

**- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత నర్సిములు**



**జడ్చర్ల, మే 1 (జనంసాక్షి):** పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం 80 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నర్సింగ్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు మీనాజ్, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, రమేష్, సీనియర్ నాయకులు బుక్కా వెంకటేశం, నిత్యానందం, బుర్ల వెంకటయ్య, అశోక్ యాదవ్, ఎర్ర ఆనంద్, అనుప కృష్ణయ్య, రాజు గౌడ్, కాజా, లక్ష్మణ్, తుంగ రఘు, చాగంటి రఘు, రాంప్రసాద్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించాలి

**- ఏఐటీయూసీ బీఓసీ రాష్ట్ర నాయకులు అందె అశోక్**

**- సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**



**చేర్యాల మే 01 (జనంసాక్షి) :** మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని ఏఐటీయూసీ బీఓసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ కార్మికులకు పిలుపునిచ్చారు. 140వ మేడే వార్షికోత్సవాల సందర్భంగా శు క్రవారం మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఎర్ర జెండాను అశోక్ ఎగుర వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 8 గంటల పనిదినం కోసం కార్మిక వర్గం పోరాడి, త్యాగాలతో సాధించుకున్న హక్కుల కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన కార్మిక నాయకుల స్ఫూర్తికి చిహ్నం మేడే అని అన్నారు. 140 ఏళ్లకు పూర్వమే 8 గంటల పని కావాలని, బానిసత్వం నుండి విముక్తి కావాలని, పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడి హక్కులు సాధించుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మికవర్గం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జింగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మనేపల్లి కిష్టయ్య, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, మండల కోశాధికారి నంగి కనకయ్య, బంగారు ప్రేమ్ కుమార్, నంగి సత్తయ్య, పోషబోయిన పరమ శేఖర్, కడుదూరి పుల్లారెడ్డి, కడారి రాజు, ఎగుర్ల ఎల్లయ్య, కర్రె ఆంజనేయులు, దండే బోయిన వెంకటేష్, బండారి సిద్దయ్య, శిగుళ్ల నరేష్, పొన్నబోయిన విఠలయ్య,పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సంతోష, సుంకోజు వెన్నెల, మల్లం అంజయ్య, సిద్దిరాం భద్రయ్య, బియ్య బాలరాజు, బండారి నర్సయ్య, సిరిగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల చెమట చుక్కలే దేశానికి ఇంధనం

**- మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి**





**జడ్చర్ల, మే 1 (జనంసాక్షి):** పట్టణంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు శుక్రవారం బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి బీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరించి, సమస్త కర్షక కార్మిక లోకానికి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జాతి నిర్మాణంలో తమ చెమట చుక్కలను ఇంధనంగా మార్చి ప్రగతి రథాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత కార్మిక వర్గానిదేనని కొనియాడారు. అటువంటి కార్మిక శక్తికి ఎల్లవేళలా అండగా ఉండటమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం పట్టణంలోని పురవీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొని కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. కార్మిక సోదరీమణుల పట్ల గౌరవాన్ని చాటుతూ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్మికులను మాజీ మంత్రి ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక బహుమతులను అందజేశారు. వారి హక్కుల పోరాటంలో బీఆర్‌టీయూ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మక్తల్‌లో రాష్ట్రస్థాయి పశువుల కృత్రిమ గర్భధారణ శిక్షణ సంస్థ

**- అతి త్వరలో ఏర్పాటుకు మంత్రి వాకిటి శ్రీహరి చొరవ**

**- స్థల పరిశీలన చేసిన రెవిన్యూ అధికారులు**



**మక్తల్, మే 01 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణం మరో రాష్ట్రస్థాయి శిక్షణ కేంద్రానికి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఇప్పటి వరకు మక్తల్ లో ఒక చిన్నపాటి సంస్థ రావాలంటేనే ఎన్నో ఇబ్బందులు వచ్చేవి. కానీ స్థానికుడు, మక్తల్ పట్టణానికి చెందిన వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా ఎన్నికవడమే కాకుండా మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో మక్తల్ రూపురేఖలే మారుతున్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేవలం అనంత పురంలో మాత్రమే పశువుల కృత్రిమ గర్భధారణ శిక్షణ సంస్థ ఉండేది. అయితే రాష్ట్రం విడిపోయిన తర్వాత అలాంటి శిక్షణా కేంద్రం తెలంగాణలో ఏర్పాటు కాలేదు. దీంతో పాడి పశుసంవర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి రాష్ట్రస్థాయిలోని సంస్థను తన సొంత స్థలమైన మక్తల్ పట్టణానికి తీసుకువచ్చి పశు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారిన పాలమూరు జిల్లాను మరింతగా పశు సమృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ఇక్కడ శిక్షణ అందించేందుకుగాను ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్ర స్థాయి పశువుల కృత్రిమ గర్భధారణ శిక్షణా సంస్థ కోసం అనువైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు శుక్రవారం రోజు పరిశీలించారు. స్థల కేటాయింపు జరిగిన వెంటనే సంస్థను భూమి పూజ చేసి తొందరలోనే ఇక్కడ శిక్షణ ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారని నాయకులు చెప్పారు. స్థల పరిశీలన చేసిన వారిలో ఆర్ ఐ భూపాల్ రెడ్డి, సర్వేయర్ రాజన్న, జిపిఓ భగవంతు, ఆశప్ప, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కల్లూరి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# అమానవీయం చెత్తకుప్పలో నవజాత శిశువు మృతదేహం



**జడ్చర్ల, మే 1 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలో అత్యంత హృదయ విదారకమైన ఘటన చోటుచేసుకుంది. కన్నతల్లి ఒడిలో ఉండాల్సిన పసికందు, పుట్టిన గంటల్లోనే నిర్దయగా చెత్తకుప్ప పాలైన వైనం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. జడ్చర్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ గుట్ట సమీపంలో ఉన్న ఒక చెత్తకుప్పలో గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన ఆడశిశువును పడేసి వెళ్లారు. శుక్రవారం ఉదయం కాలనీకి చెందిన కొందరు చిన్నారులు అక్కడ క్రికెట్ ఆడుతుండగా, మృతి చెందిన శిశువు మృతదేహం వారికి కనిపించింది. గమనించిన పిల్లలు వెంటనే కాలనీవాసులకు సమాచారం అందించారు. అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే, చెత్తకుప్పలో పడి ఉన్న ఆ చిన్నారి మృత దేహాన్ని వీధి కుక్కలు పీక్కుతిన్నాయి. శిశువు యొక్క రెండు కాళ్లను కుక్కలు పీక్కుతిన్నట్లు గుర్తించారు. స్థానికుల సమాచారంతో జడ్చర్ల పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిశువు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా 140వ మే డే వేడుకలు




**మక్తల్, మే 01 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణ కేంద్రంలో మేడే సందర్భంగా 140 వ మే డే సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సి ఆర్ గోవింద్ రాజ్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కరీమ్ కృష్ణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి న గత 13 సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక విధానాలను ని సిగ్గుగా అమలు చేస్తున్నది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 100 సంవత్సరాల క్రితం నుండి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కలిపి వేసి 4 లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెస్తూ కార్మిక వర్గానికి సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమై హక్కు కనీస వేతనం అడిగే హక్కు పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు నోచుకోకుండా కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక కార్మిక వర్గం ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సరళీకరణ నూతన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, జి కురుమూర్తి, టి మూర్తి, అమర్ బస్ రవి, షరీఫ్, జీకే ఆంజనేయులు, కరీమ్ బాలస్వామి, జి హనుమంతు, వి రామన్న, కే బాలరాజ్, కట్ట బాలరాజ్, సాల శంకరమ్మ, ఆర్ ఆనంద్ కుమార్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుని కవచకుండలం బిగించిన పిడికిలి

**- ఎమ్మెల్యే బండ్ల**

**- కార్మిక కర్షకులతోనే సమాజ నవ నిర్మాణం సాధ్యం**

**- కార్మిక లోకం శ్రమ,వారి త్యాగం వెల కట్టలేనిది**

**- కార్మిక కర్షక విద్యార్థి మేధావుల ఐక్యత అవసరం**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30( జనం సాక్షి) కార్మికుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలో మల్టీపర్పస్ ట్రేడ్ యూనియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఎకరా పొలంలో ఈ రోజు మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ మరియు ప్రత్యేక కార్యాలయాల నిర్మాణాలకు భూమి పూజ చేస్తూ ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికులతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే. అనంతరం అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఘనంగా మేడే వేడుకల్లో పాల్గొన్నారు. బిగించిన పిడికిలి అనేది వేళ్లను అరచేతిలోకి గట్టిగా ముడుచుకోవడం కాదని,ఇది నిశ్చయత, కోపం, లేదా పోరాట స్ఫూర్తికి సంకేతం అని,రాజకీయ ఉద్యమాలలో ఇది సంఘీభావ ప్రతీకగా, చిన్న పిల్లలలో సహజమైన అసంకల్పిత చర్యగా కనిపిస్తుందని . ఇది శారీరక శక్తిని, దృఢ నిశ్చయాన్ని సూచిస్తుందన్నరు.

కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకొస్తున్నాయని వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని, గత కొన్నేళ్లుగా తమ సమస్యల పైన కూర్చొని చర్చించేందుకు ప్రత్యేక స్థలం లేదని సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక స్థలం కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. వారందరి విన్నపాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మల్టీపర్పస్ ట్రేడ్ యూనియన్ కమిటీ హాల్స్ మరియు ఆఫీస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎకర పొలం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం రూ. 50 లక్షలతో పనులు ప్రారంభించడం జరుగుతుందని, అదనంగా మరో రెండు కోట్లు కేటాయించి రెండేళ్లలో పనులు పూర్తి చేసి మల్టీపర్పస్ కమిటీ హాల్‌ను కార్మిక సంఘాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఆయా సామాజిక వర్గాలు శుభకార్యాలు జరుపుకోవడానికి ప్రత్యేకంగా కమిటీహాల్స్ నిర్మించడం జరిగిందన్నారు. కార్మిక సంఘాలకు కూడా నిర్మాణం పూర్తి చేసి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయ లక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, చైర్మన్ బాబర్, గజంబు రామన్ గౌడు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో లేబర్ కోట్స్ రద్దు, సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమిద్దాం



**కృష్ణ,(జనంసాక్షి):** మే డే సందర్భంగా కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ శివారులో టై రోడ్ దగ్గర శుక్రవారం 140వ మే డే టియుసిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.జీ భుట్టో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు, ఆనంద్,రైతు సంఘం, భాస్కర్ మాజీ పిడిఎస్ యు,రాష్ట్ర నాయకు ప్రసంగిస్తూ మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోట్ల రద్దుకై ,సమాన పనికి సమాన వేతనంక ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు.దేశంలోనూ రాష్ట్రంలోనూ పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య పైన కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ గొడ్డలి పెట్టుగా మారాయి ఇలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని దేశంలో కార్మికులను కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక చాలా ఇబ్బంది గురవుతున్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చి పెర్మనెంట్ ఉద్యోగాలను భర్తీ చేయనట్లా నూతన నాలుగు లేబర్ కోడ్, రద్దు, ఉద్యోగాల్లో కోత విధిస్తూ ధరలను విపరీతంగా పెంచుతూ కార్మిక వర్గ బతికులను అతలాకుతలం చేస్తూ కుటుంబాలను సంక్షోభంలోకి నెడుతున్న పరిస్థితులపై సామ్రాజ్యవాద యుద్ధం మాదాచార్యులను ఖండిస్తూ నాలుగు లేబర్ కోట్లు రద్దు అయ్యే వరకు మనమంతా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, చంద్రు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎల్లప్ప, హుసేన్ అప్ప, కొండన్న ,మేస్త్రి సంఘం నాయకులు రమేష్, మిషన్ భగీరథ సంఘం నాయకులు మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**కృష్ణ, మే 1 (జనంసాక్షి):** కృష్ణ మండలం ముడుమాల్, చేగుంట, రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల పాలెం ఆధ్వర్యంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాతలు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కర్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫసర్ డాక్టర్ ఎమ్ అర్. భానుశ్రీ మాట్లాడుత వారిలో గిరాకి ఉన్న రకాల సాగుపై రైతులకు సూచనలు చేశారు. అలాగే సమగ్ర ఎరువుల యాజమాన్య, యూరియా వినియోగం గురించి వివరించారు. మరియు డాక్టర్ వి. అనీల్ సేంద్రిమ పద్ధతుల అవలంబన ద్వారా భూసారం పెరిగి మంచి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం ఎ. ఓ సుదర్శన్ గౌడ్ రైతులకు, కొనుగోలు చేయడానికి కొత్తగా వచ్చిన యూరియ భుకింగ్ యాప్" గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రతి పంటలో భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమగ్ర చీడపీడల నివారణ, సేంద్రియ పద్ధతులల్లో సాగు, పురుగు మందుల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తీలను రైతులకు వివరించారు. చేగుంట గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి జి.సునీల్ కుమార్ ,వ్యవసాయ కళాశాల పాలెం విద్యర్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలోగ్రామ స్థానిక సర్పంచ్స్, ఉప సర్పంచ్ విజయ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్య ఉద్యమాలు చేయాలి

**- సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి**

**వీపనగండ్ల, మే 1 (జనంసాక్షి) :** సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం జెండాను గ్రామ మాజీ ఉపసర్పంచ్,సిపిఎం సీనియర్ నాయకులు. వెంకటయ్య, మాందాపురం నరసింహ ఎగురవేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుండి కార్మిక కర్షకులకు వ్యతిరేకంగా కొత్త చట్టాలు తీసుకొచ్చి 8 గంటలనుండి 10 గంటల వరకు పని చేయాలని చట్టం తీసుకురావడం, నల్ల వ్యవసాయ చట్టాలు తీసుకుని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి విధానాలపై మేడే స్ఫూర్తితో కార్మిక కర్షకులు అందరు



ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, వెంకన్న గౌడ్, నక్క ఆంజనేయులు, లక్ష్మణ్, రామకృష్ణ,నవీన్, రామన్ గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

# చికాగో అమరుల త్యాగాలను పరిహాసం చేస్తున్న కేంద్రం : సిపిఐ

**వనపర్తి బ్యూరో మే 1 (జనంసాక్షి) :** అమెరికా చికాగోలో కార్మిక అమరుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కేంద్ర బిజెపి ప్రభుత్వం పరిహాసం చేస్తోందని బుద్ధి చెప్పాలని కార్మికలోకానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, వనపర్తి నియోజకవర్గకార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. వనపర్తిలో సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో 141 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్రెమ్మ గుడి, పార్టీ ఆఫీస్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, టీచర్స్ కాలనీ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో విజయ రాములు, కళావతమ్మ, చంద్రయ్య, పృథ్వి నాదం, ఎర్ర కురుమయ్య ఎర్రజెండాలను ఆవిష్కరించగా స్నేహ ఫుట్పాత్ సెంటర్, జిల్లా ఆస్పత్రి, మెడికల్ కాలేజ్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతన్న, శ్రీను ఏఐటీయూసీ అరుణ పతాకాలను ఆవిష్కరించారు. 18 గంటల పరిధినాన్ని తగ్గించాలని, కనీస వేతనం ఇవ్వాలని అమెరికా చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ఉద్యమించారన్నారు. పాలకులు జరిపిన కాల్పుల్లో చాలామంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అందులో ఒక కార్మికుడు తన శరీరం నుంచి కారుతున్న రక్తంలో తన అంగిని తడిపి ఎగరవేశారని అదే నేడు ఎర్రజెండాగా ప్రపంచ కార్మికులకు కష్టజీవులకు అండగా ఉండి పోరాడుదన్నారు. అమరుల పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని దినం ప్రపంచవ్యాప్తంగా అమలవుతుండగా భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను లేబర్



కోడలుగా మార్చి పనిదినం 12గంటలకు పెంచటం దుర్మార్గమన్నారు. కార్మికుల శ్రమను సంపన్నులకు దోచి పెట్టేందుకే నరేంద్ర మోడీ 12 గంటల పనిదినం చేశారని వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. స్వాతంత్ర కాలం నుంచి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా విభజించి వేతనం కోసం పోరాడే హక్కు, సంగం పెట్టుకునే హక్కు లేకుండా చేసిన నరేంద్ర మోడీ దుర్మార్గం ప్రభుత్వానికి కార్మికుల ఐక్యమై బుద్ధి చెప్పాలన్నారు. కార్మికులు సంఘటితంగా పోరాడితేనే వారి హక్కులు దక్కుతాయి అన్నారు. సిపిఐ, ఏఐటీయూసీ ఎర్రజెండాల కింద ప్రజలు కార్మికులు ఏకమై పోరాడాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సీనియర్ నేత కళావతమ్మ, సిపిఐ, ఏఐటీయూసీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డిహెచ్పిఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 167వ జాతీయ రహదారి ప్రమాదం..

**- మూడుబైకులు ఢీకొనడంతో ఐదుగురికి గాయాలు..**



**మహమ్మదాబాద్, మే 01 (జనంసాక్షి) :** మూడు బైకులు ఢీ కొట్టుకుని ఐదుగురికి గాయాలైన ఘటన. 167వ జాతీయ అరహదారిపై నంచర్ల గేట్ ఎక్స్ రోడ్లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం నాడు హైదరాబాద్ నుంచి కోస్గి వైఫ్ వెళుతున్న ఓ బైక్ అతివేగంతో రావడంతో.పరిగి వైపు వెళుతున్న బైకును ఢీ కొట్టింది.ఈరెండు బైకులు వెళ్లి పక్కనే ఆగిఉన్న మరో బైక్ ని ఢీకొట్టగా,ఆ బైక్ పై ఎల్కిచెరువుతండా పంచాయతీ కార్యదర్శి మరో వ్యక్తి ఉన్నారు,గువ్వనికుంటకు చెందినవారు. ఇద్దరు కోస్గి వైపు వెళ్తున్న వ్యక్తులు. ఇద్దరు ఈ ప్రమాదంలో మూడు బైకుల పైన ఆరుగురు వ్యక్తులు ఉన్నారు. అందులో ఐదుగురికి గాయాలు అయినట్లు అందులో పంచాయతీ కార్యదర్శికి ఎలాంటి గాయాలు కాలేవు. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారం తెలిపారు.గాయాలు అయిన నలుగురిని చికిత్సకొరకు 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరొకరు ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు అని సమాచారం.

# మూడుకు చేరిన రైతుల మృతుల సంఖ్య



**ఎర్రవల్లి, మే 1(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో జాతీయ రహదారి 44 పై ఏప్రిల్ 27న జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడుకు చేరిన రైతుల మృతుల సంఖ్య. వనపర్తి జిల్లా పెబ్బేరు నుండి వడ్డేపల్లి మండలం.. కోయిల్ దిన్నే గ్రామానికి వరిగడ్డితో వస్తున్న ట్రాక్టర్ ను ఢీకొన్న డీసీఎం వాహనం ఒకే కుటుంబాన్ని చెందిన ముగ్గురు అన్నదమ్ములు మృతి. వి.కృష్ణారెడ్డి, వి.తిక్కా రెడ్డి ఇద్దరూ అదేరోజు కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా వి.చంద్రమోహన్ రెడ్డి హైదరాబాదులోని కేర్ ఆస్పత్రిలో మృత్యుతో పోరాడుతూ ఈరోజు మృతి. ఇంటి పెద్ద దిక్కులను కోల్పోయిన కుటుంబం.. శోకసముద్రంలో కోయిల్ దీన్నే గ్రామం.

# 14వ మేడే వారోత్సవాలు ఘనంగా జరుపుకున్న సిఐటియు నాయకులు



**మాగనూర్ (జనంసాక్షి):** 140 వ మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమేద్దాం. మేడే వారోత్సవాలు జయప్రదం శుక్రవారం రోజు మాగనూరు మండల కేంద్రంలో 140వ మే డే సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భరత్ కుమార్ జెండా ఆవిష్కరించ దం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భరత్ కుమార్, సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 13 సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక విధానాలను సిగ్గుగా అమలు చేస్తున్నది.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి అశోక్, భవన నిర్మాణ కార్మిక సంఘం మం డల అధ్యక్షులు కోల్పూర్ నర్సింలు, బోయ రవి, ముష్టి వెంకటయ్య, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బాలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాకిటి వెంకటయ్య, ఎస్ ఆంజనేయులు, ఈడిగే రాజు, హమాలి యూనియన్ నాయకులు శేఖర్, బ్యాగరి వాబయ్య, హనుమంతు, పాటిమీద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఉపాధి హామీ పని హక్కులను పరిరక్షించుకోవాలి

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**నిజాంపేట, మే 1 (జనంసాక్షి):** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే స్ఫూర్తితో ఉపాధి హామీ పనిహక్కులను పరిరక్షించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్, డి బి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ లు పిలుపునిచ్చారు. మే డే నుండి జూన్ 16 జాతీయ గృహ కార్మికుల దినోత్సవం వరకు డి బి ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధి హామీ పని హక్కుల పరిరక్షణ యాత్ర నిజాం పేట్ మండలం కల్వకుంట గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహించారు. చెరువులో ఉపాధి హామీ పని ప్రదేశంలో పని చేస్తున్న కూలీలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలను, కనీస వేతనాలను చట్టబద్ధం చేశారని గుర్తు చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ల పేరుతో రద్దు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పని హక్కులను పాలకులు హరిస్తున్నారన్నారు. గత 20 ఏండ్లుగా అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పని హక్కులను కాలరాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్ ఆమోదించిన పనులకు బదులు కేంద్ర ప్రభుత్వమే తనకు నచ్చిన ప్రాంతంలో పనులకు నోటిఫికేషన్ ఇస్తేనే పనులు చూపుతారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించకుండా రాజ్యాంగ వ్యతిరేకమైన వీబి గ్రామ్ జీ చట్టాన్ని అమలు చేయబోతున్నారని ఆరోపించారు. పని హక్కుల పరిరక్షణకు దేశవ్యాప్తంగా పనిహక్కుల పరిరక్షణ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. వి బి గ్రాంజి చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని శంకర్ డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో హక్కుగా కల్పించాల్సిన నీరు నీడ వైద్య సౌకర్యం కల్పించకుండా ఉపాధి హామీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. కూలీలకు వేతనంతో పాటు వేసవి అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నిజాంపేట్ మండల అధ్యక్షులు బేగరి చంద్రం, రేణుక ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి

## - గృహప్రవేశ దంపతులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో మే 1 (జనంసాక్షి) :** వనపర్తి నియోజకవర్గం పెద్ద మందడి మండలంలోని, జగత్‌పల్లి గ్రామానికి ఎల్లమ్మ వెంకటయ్య, మణిగిల్ల గ్రామంలో రేణుక నాగేష్ ఇండ్ల గృహప్రవేశానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు తన తరపున, పుట్టింటి కానుకగా నూతన వస్త్రాలను అందించి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సొంత ఇంటి కల నెరవేరుతుందో లేదో అని భయపడిన తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి, తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు వారు కృతజ్ఞతలు తెలియ జేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే...**

పెద్దమందడి మండల కేంద్రంలో మణిగిల్ల గ్రామాకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు ఇందిరమ్మ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తే ఖబర్దార్ : కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ

**వీపనగండ్ల, మే 1 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల సందర్భంగా సిఐటియు జెండాను హమాలీ సంఘం అధ్యక్షులు మండ్ల పుల్లయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ,సిఐటియు మండల కార్యదర్శి బాల గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడే ఉత్సవాల సందర్భంగా కార్మికులందరూ తమ హక్కులు డిమాండ్ల పరిష్కారం కోసం దీక్షా దినంగా చేపట్టాలని, మేడే కార్మికుల పోరాట స్ఫూర్తితో మన హక్కుల సాధించుకోవాలని దీనికోసం అన్ని వర్గాల కార్మిక కర్షకులు ఐక్యంగా ఉండి పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాళరాత్రి ఖబర్దార్ అని హెచ్చరించారు. ప్రభుత్వాలకు భయపడితే కార్మిక, కర్షక హక్కులను సాధించుకోలేమని అసంఘటిత కార్మికులందరు ఐక్యమే న్యాయమైన హక్కుల సాధనకు నడుము బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి,సిఐటియు నాయకులు ఆశన్న,బాలకృష్ణ చారి,హమాలీ నాయకులు శ్రీను, ఈశ్వరయ్య,వీరబాబు,వెంకటేష్,బాలపీర్,కృష్ణయ్య, రాముడు, నాగశేషి, కెవిపిఎస్ నాయకులు మురళీ,శరత్, రాము వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మే డే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

## - సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిట్టి పెల్లి సత్తిరెడ్డి పిలుపు



**కొమురవెల్లి మే 1 (జనంసాక్షి):** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక చట్టాల రక్షణ కోసం ప్రజలు కార్మికులు సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు ఈరోజు 140వ మే డే సందర్భంగా కొమురవెల్లి పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కొమురవెల్లి లోని పోలీస్ బొమ్మ మరియు స్కూల్ వద్ద ఉన్న సిపిఎం జెండాలను ఆవిష్కరించారు మండలంలోని అన్ని గ్రామాలలో జెండాలు ఆవిష్కరించి మండల కేంద్రంలో ర్యాలీ చేశారు ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మే 1వ తేదీన కార్మిక వర్గం అమెరికాలోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున ఐక్యమై 8 గంటల పని కోసం కనీస వేతనాల అమలు కోసం ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పన లాంటి అనేక హక్కుల కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసి హక్కులు సాధించుకున్నారని ప్రపంచవ్యాప్తంగా మేడే స్ఫూర్తితో ప్రపంచ కార్మికులంతా ఐక్యమై కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద దాసరి ప్రశాంత్ మండల నాయకులు తేలు ఇస్తారి పుల్లంపల్లి సాయిలు బక్కిలి బాలకిషన్ తాడూరి మల్లేశం నీల బిక్షపతి మెతుకు రమేష్ సార్ల యాదయ్య ఆరుట్ల రవీందర్ తాడూరి భరత్ కుమార్ ప్రశాంత్ నరేష్ ప్రశాంత్ బాబు మాదాసు యాదయ్య రామ్ రెడ్డి సున్నం యాదగిరి కానుగుల రాజు మల్కనీ కనకయ్య బచ్చలి అశోక్ తాడూర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నారాయణపేట కలెక్టరేట్లో ఘనంగా మేడే ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే1(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ శ్రీను ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉద్యోగ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు అని అన్నారు. కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్న అన్నారు.

నారాయణపేట జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ, ఇతర కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా జిల్లాలో వివాహ కానుక, ప్రసూతి సాయం సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణాలకు తదితర క్లాయములకు ఈ ఆర్థిక సంవత్సరంలో 36 కోట్ల రూపాయలు మంజూరు చేయడమైనదని తెలిపారు నారాయణపేట జిల్లాలో అర్హులైన కార్మికులు తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నందు బివో సి కార్డు 110 రూపాయలు మీ సేవలో చెల్లించి పొందాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ , ప్లంబర్,పెయింటింగ్ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు అర్హులైన వారికి కంప్యూటర్ కోర్సులు చేయిస్తున్నమని ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నామని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య నివేదికలు కార్మికులను అందజేస్తున్నమని తెలిపారు .లేబర్ కార్యాలయం నుండి అందుతున్న ఈ పథకాలను అరులైన వారు సద్వినియో గంచేసుకోవాలని కోరారు. సంగటిత కార్మికులు ఈ శ్రమ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ శ్రామ్‌కార్డును పొందాలన్నారు . ఈ శ్రామ్ గుర్తింపు కార్డు పొందిన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు ఎక్స్రేషన్ అందిస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న పథకాలాల ప్రయోజనాలను పెంచాలని కోరారు. వివాహ కానుకకు లక్ష రూపాయలు, ప్రసూతి సాయం లక్ష రూపాయలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెబర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ తిలక్ నారాయణపేట జిల్లా తుఫాన్ డ్రైవర్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షులు వెంకటరాములు ,జిల్లా కార్యదర్శిబాలకృష్ణ ,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుఅనుమంతు ,కోశాధికారి సాయిలు కార్మిక సంఘం నాయకులు సోఫీ మజార్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 10వ తరగతి విజేతల సత్కారం



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో,మె1(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 10వ తరగతి విజేతల అభినందన కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో నివసిస్తూ విద్యను అభ్యసించిన విద్యార్థులు, 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కన బరిచిన సందర్భంగా వారికి సత్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు బి.దిలీప్ 571 మార్కులు (బిజినపల్లి బాలుర వసతి గృహం), నికిల్ గౌడ్ 569 మార్కులు (కొల్లాపూర్ బాలుర వసతి గృహం), ఎ.సింధూజ 569 మార్కులు (అచ్చంపేట బాలి కల వసతి గృహం) వర్షితా శ్రీ 567 మార్కులు (కొల్లా పూర్ బాలికల వసతి గృహం) జిల్లా అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం ఈ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. వసతి గృహాల్లో ఉంటూ అత్యుత్తమ మార్కులు సాధించ డం ద్వారా వసతి గృహాల కీర్తిని పెంచారని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించడానికి పేదరికం అడ్డంకి కాదని, ఈ విద్యార్థుల విజయాలు భవిష్యత్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు నాయక్, సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి కవిత, సంబంధిత వసతి గృహాల సంక్షేమఅధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు అంకితం అవుదాం



**చౌటకూర్, మే 01 (జనంసాక్షి):** కార్మికుల హక్కుల సాధనకై అంకితమవుదామని ఐక్య పోరాటాలతో లేబర్ కోడులను అడ్డుకునేందుకు కార్మిక వర్గం సంఘటితం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు పిలుపునిచ్చారు. 140 మే డే దినోత్సవా కార్యక్రమం శుక్రవారం చౌటకూర్ మండలం శివంపేట లో గల బీరు పరిశ్రమ ప్రధాన ద్వారం దగ్గర సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పరిశ్రమలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి బాగా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చుక్క రాములు సిఐటియు జెండా ఆవిష్కరించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మే డే స్ఫూర్తిగా కార్మికుల తమ హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలియ జేశారు. 8 గంటల పని దినాల కోసం 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు సమ్మె చేసి ఆత్మ బలిదానాలు చేశారని గుర్తు చేశారు మే డే సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి కార్మిక హక్కులకై మేడే స్ఫూర్తితో నిరంతర పోరాటం చేయాలని కేంద్రం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిచో పోరాటాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కార్మికులలో ఉత్సాహాన్ని నింపారు.

తదానంతరం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో సంగారెడ్డి కి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ఉపాధ్యక్షులు పి బాగా రెడ్డి పర్మనెంట్ యూనియన్ కార్యదర్శి ప్రసన్న రావు జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ జరిగింది.

# మేడే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలకు సిద్ధం

**- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు రాళ్లబండి శశిధర్**




**చేర్యాల మే 01 (జనంసాక్షి) :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో ప్రజల హక్కుల పరిరక్షణ కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం 140వ మేడే సందర్భంగా చేర్యాల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ కూడలల్లో ఎర్ర జెండాలు ఆవిష్కరించారు. ఉపాధి హామీ చట్టానికి పేరు మార్చి విబిజి రాంజీ పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని పేదల నోటికాడి బుక్కను లాక్కునే విధంగా కేంద్రం పేదలపై దాడి చేస్తున్న ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన వ్యవసాయ విత్తన చట్టాన్ని తీసుకువచ్చి బహుళజాతి సంస్థలకు తలుపులు బార్ల తెరిచి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నేడుతున్నారని అన్ని వర్గాల ప్రజలపై భారాలు వేసి ప్రజలపై దాడి చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితమై ఐక్య పోరాటాల చేద్దాం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పార్టీ కార్యాలయం వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, బండ కింద అరుణ్ కుమార్, ఆముదాల నర్సిరెడ్డి, బోయిన మల్లేశం, ముత్యాల ప్రభాకర్, షిరిడి మల్లయ్య, దండబోయిన నవీన్, చంద్రారెడ్డి, బూడిద గోపి, జనగామ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి, పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, ఆముదాల రంజిత్ రెడ్డి, మంచాల నారాయణ, గుప్త రామగల జోకయ్య, కోఆప్షన్ నెంబర్ ఎస్ డి ఇబ్రహీం, ఎం సత్యనారాయణ, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పెద్దమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం



**వెల్దుర్తి మే 01 (జనంసాక్షి) :** వెల్దుర్తి మండల పరిధిలోని కలాంశెట్టిపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పెద్దమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలుగురువారం నుండి ప్రారంభమయ్యాయి మొదటి రోజు అమ్మవారి ప్రాంగణంలో పందిరి తో పాటు మూడు గంటలకు నల్ల పోచమ్మ దుర్గమ్మ లకు బోనాల ఊరేగింపు నిర్వహించారు శుక్రవారం ఆలయంలో గణపతి పూజ పుణ్య వచనము మంటప దీపారాధనమూల మూర్తులకుకుఅభిషేకము అర్చన పూర్ణాహుతి శాంతి కల్యాణము మహా ఆశీర్వాదము నిర్వహించారు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పణ సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించారు శనివారము అమ్మవారి ఒడిబియ్యము అన్న ప్రసాద అన్న వితరణ కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఉత్సవాలకు ముందుగా ఆలయం ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు పద్మశాలి కులస్తులు నేత చీరను అమ్మవారి ఉత్సవాలకు బహుకరించారు నిత్యం ఆలయ ప్రాంగణంలోభజన తో పాటు పెద్దమ్మ ఒగ్గు కథ ను కళాకారులు చెప్పారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ కులస్తులు మాజీ ఎంపిటిసి నరసింహులు పడిగే బాలేష్ సిద్ధిరాములు నర్సింలు వెంకటేశం భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను రక్షించుకోవాలి

**- యూనియన్ జిల్లా అడ్వైజర్ బి.స్వామి**



**తూప్రాన్ మే 1(జనంసాక్షి):** 140వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ విద్యుత్ ఏడి కార్యాలయంలో ముందు సిఐటి యు జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటియు జిల్లా అడ్వైజర్ స్వామి మాట్లాడుతూ అధికారులకు కార్మికులకు ఉద్యోగులకు వినియోగదారులకు అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను సాధించుకోవాలని అదేవిధంగా విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని థర్డ్ డిస్కశీ ను వ్యతిరేకించాలని ఈరోజు ముఖ్యంగా ఆర్టిజన్, ఆన్ మ్యాన్, పీస్ రేట్ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అధికారంలోకి రాకముందుకు ప్రభుత్వము అనేక సభలలో పీపుల్స్ మార్చ్ పాదయాత్రలలో అసెంబ్లీ సాక్షిగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ కార్మికులుగా గుర్తిస్తామని చెప్పడం జరిగింది. హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఫాసి, రాజిరెడ్డి,శ్రీను,హనుమశీత్ తదితరులు పాల్గొన్నారు

## మెదక్ విద్యుత్ కార్యాలయం వద్ద ఎగిరిన కార్మిక జెండా



**మెదక్ మున్సిపాలిటీ మే 01, (జనంసాక్షి):** మేడే సందర్భంగా మెదక్ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద తెలంగాణ లోని విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఒక కార్మిక సంఘం 327 యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. యూనియన్ నాయకులు నర్సింగం, నాగరాజు మాట్లాడుతూ.. పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యేసయ్య, స్వామితో పాటు యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మేడే



**హత్నూర, మే01 (జనంసాక్షి) :** కార్మికుల హక్కులు,ఐక్యతను చాటిచెప్పేలా ప్రతి యేటా మే 1న జరుపుకునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలను శుక్రవారం హత్నూర మండలం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కాసాల గ్రామ పంచాయతీ వద్ద కార్మికులు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడే శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శేఖర్, ఇంద్రసేన, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తాల్పూర్‌లో లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం

**వెల్దుర్తి మే 1 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అస్తాల్పూర్ గ్రామ సమీపంలో పాండవుల గుట్టపై వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో శుక్రవారం స్వామివారి కల్యాణోత్స వాన్ని పురోహితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు పురోహితుల వేద మంత్రోచ్ఛ రణ మధ్య జరిగిన కార్యక్రమం ఎంతో కన్నుల పండుగ జరిగింది వందలాది సంవత్సరాల చరిత్రగలలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు కళ్యాణోత్సవంలో మహిళలు భక్తులు పాల్గొని స్వామి వారికి కానుకలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు

## పౌర్ణమి వేళ .. జయ జయ ద్వానాలు



**పాపన్నపేట, మే 1 (జనంసాక్షి) :** భక్తుల జయ జయ ద్వానాలతో అరణ్యంలో ఆధ్యాత్మికత సంతరించుకుంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకొని వనదుర్గా క్షేత్రంలో వైభవంగా పల్లకీ సేవా నిర్వహించారు. అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజగోపురం, శివాలయం ముందుగా ఈ ఊరేగింపు కనుల పండువగా సాగింది.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



**అల్లాదుర్గం మే 1 (జనంసాక్షి) :** మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్గం కావడంతో మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. మండల పరిధిలో సీతానగర్ గ్రామానికి చెందిన నల్లచెరువు నాగయ్య ఇంటికి గురువారం రాత్రి అందాజ 10:30 సమయంలో మంటలు చెలరేగడంతో ఇంటిలోని విలువైన నగదు, గృహ పరికరాలు, వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదంలో మూడు లక్షల ఆస్తి నష్టం జరగడంతో, స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు నాగయ్య ఫిర్యాదు చేశారు, ఎస్ఐ శంకర్ సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదంపై విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా మల్లన్నకు బోనాలు



**అల్లాదుర్గం మే 1 (జనంసాక్షి) :** మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం మల్లికార్జున స్వామి కి బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సందర్భంగా వందలాదిమంది మహిళలు, భక్తులు గ్రామ పురవీధుల గుండా బోనాలతో మల్లికార్జున స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి బోనాల మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాలను తిలకించడానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా మే డే వేడుకలు..

**పెద్ద శంకరంపేట మే 01 (జనంసాక్షి) :**

మే డే పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో పంచాయతీ కార్మికులు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మేడే వేడుకలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఎగరవేశారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సిబ్బంది. పల్లె బోయిన రాములు. సంగయ్య సిహెచ్ రాములు దాసు భూమయ్య పంచాయతి కార్మికులు పాల్గొన్నారు..

విద్యుత్ శాఖ కార్యాలయంలో 1104 ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ బాధ్యులు సిహెచ్ సాయిలు ఫణేందర్ అశోక్ సతీష్ శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో పోలీస్ యాక్ట్ అమల్లో ఉంది

**- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 1 (జనంసాక్షి):** మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా మే 01 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ – – 1861 అమలులో ఉంటుం దని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధ మని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వ హణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహక రించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు నియామకం

**- కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి జిల్లా విద్యాధికారి యస్.రాజు**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 1 (జనంసాక్షి):** ఇంచార్జి జిల్లా విద్యాధికారి గా ఎస్.రాజు బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్యా వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి ,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ,విద్యాశాఖ పర్యవేక్షకులు లక్ష్మీకాంత్ మరియు సమగ్ర శిక్ష అధికారులు నవీన్ రాజులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమీద్దాం



**శివ్వంపేట మే 1 (జనంసాక్షి) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పరిష్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివ్వంపేట లో 140 వ మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆష్కరణలు చేశారు. మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల, గోమారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ రంగం కార్మికుల ఆధ్వర్యంలో గూడూరు, చండి, దొంతి, చెన్నాపూర్ అలాగే వివిధ గ్రామాలలో వివిధ రంగాల కార్మికులతో సిఐటియు జెండాల ఆవిష్కరణ జరిగాయి. అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 4 లేబర్‌కోడ్స్‌ను తీసుకొచ్చిం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సువర్ణ, హమాలి నాయకులు ముత్యాలు, ఆశారంగం మండల నాయకులు రేణుక, నర్సమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా చెరుకు సాయికుమార్ నియామకం



**నర్సాపూర్ మే 1 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నగేష్‌ను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్‌కు భాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ప్రతిమా సింగ్, అదరపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ జిల్లా అధికారులు, నర్సాపూర్ మున్సి పాలిటీ సిబ్బంది, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా చెరుకు సాయికుమార్ 2025 గ్రూప్ వన్ అధికారినీ ప్రభుత్వం నియమించడం జరిగింది. శనివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్‌ను, అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ మాట్లా డుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిచే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్‌గా నియామకమైన సందర్భంలో కలెక్టరేట్ జిల్లా అధికారులు, నర్సాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# భగలాముఖీ అమ్మవారికి విశేష పూజలు

**- వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం**

**- ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం**

**శివ్వంపేట మే 1 (జనంసాక్షి) :** పూర్ణిమ శుక్రవారం ఈ రెండు కలిసి రావడంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన భగలాముఖి శక్తి పిఠానికీ తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పీఠంలో కొలువైన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే మరి కొందరూ భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించి వారి మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహిస్తూ, బగలాముఖీ అమ్మవారికీ పీతవర్ణ పువ్వులు, వస్త్రాలతో అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన, అలాగే రుద్రాయామల, శ్రీసూక్త, దేవిసూక్త, రుద్రాసూక్త బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. చివరగా పూర్ణాహుతితో హోమాన్ని పరిపూర్ణం చేసి, మంత్రపుష్పం పాటించారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా, స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ మల్లేష్, పూజారులు శాస్త్రుల వివేక్ శర్మ, అర్చకులు కమలేష్ పండిట్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బాసంపల్లి పోచగౌడ్, వంజరి కొండల్, వరగంటి రమేష్ గుప్తా, మొగుడంపల్లి భాస్కర్, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# బుద్ధ పూర్ణిమ వేడుకలు

**హత్నూర, మే01 (జనంసాక్షి) :** బౌద్ధమత స్థాపకుడు గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు శుక్రవారం మండలంలోని గుండ్లమాచునూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కేంద్ర కమిటీ సభ్యుడు సాయమ్మొల్ల చంద్రయ్య మాట్లాడుతూ రాజ వంశంలో జన్మించిన బుద్ధుడు ఓ రోజు నగరంలో తిరుగుతున్న సమయంలో వృద్ధులు, రోగులు,మృతదేహాలు,సన్యాసిని చూసి చలించిపోయిన అతను రాజ వైభోగాలను త్యజించి సత్యాన్వేషణ ప్రారంభించారన్నారు. కార్యక్ర మంలో సర్పంచి శ్రీహరి,నాయకులు నర్సింగ్ రాజ్, శంకర్, సంతోష, రమేష్, శ్రీనివాస్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య కార్యకర్త తిరుపతిగౌడ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**చేర్యాల మే 01 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని, పార్టీలో మరింత సేవ చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ బాల నర్సయ్య, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, కౌన్సిలర్లు వీరబత్తిని సదానందం, భూనాద్రి సురేష్, కమలాపురం గీతాంజలి, ఎండి ఎజాజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్త్యాల నాగేశ్వరరావు, బీరెడ్డి ఇన్నారెడ్డి, పుర్మ వెంకటరెడ్డి, ఎర్రోళ్ల రామచంద్రం, తదితరులు ఉన్నారు.

# నేటి నుండి శివంపేటలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టోత్సవాలు

**చౌటకూర్, మే 01 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శివంపేట గ్రామం లో పోచమ్మ తల్లి విగ్రహ వర్తిష్ట మహోత్సవాలు ఈనెల రెండవ తేదీ నుండి ప్రారంభమవుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల రెండు మూడు నాలుగువ తేదీలలో 3 రోజులపాటు జరగనున్న ఈ విగ్రహ ప్రతిష్టోత్సవాలు పసల్వాదిలోని శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం వేదిక పర్యవేక్షణలో జరుగుతున్నాయి. 2 నా ఉదయం గణపతి పూజ పుణ్య వాచన అఖండ దీపా స్థాపన రక్షాబంధనం మాతృక నవగ్రహ సర్వతోపాత్ర మండల దేవత ఆహ్వానం 3వ తేదీన ఉదయం నుండి అవహేతదేవత భోజనం అవహేతదేవత అవగాహనం చండీ రుద్ర మూల మంత్ర వాహనం ధన్య దివాస పాల పుష్పదినవాసములు శశాధివాసం మహాప్రాసాద వీరతరణ నాలుగవ తేదీన కర్త బీజ చాతు రాత్రులు వ్యాసములు యంత్ర ప్రతిష్ట మూర్తి ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట జీవ కళ్యాణము పూర్ణ హంతి మహాదశి శివార్చనం సాయంత్రం 6 గంటలకు బోనాల సమర్పణ ఉంటుందని కురుమ సంఘం ప్రతినిధులు తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చౌటకూర్, మే 01 (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాలలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ టెక్నాలజీ మంత్రివర్యుల ఆదేశాల మేరకు మండలంలోని గంగోజిపేట, చక్రియల్, వెండికోల్ పంచాయతీల పరిధిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ పాల్గొని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ఎలాంటి అవకతవకలు లేకుండా కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారులను నమ్మి మోసపోకుండా ఉండాలని నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. అవసరమైతే తర్పలిన్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్దేశమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ సంబంధిత గ్రామాల సర్పంచులు మల్లారెడ్డి అశోక్ శ్రీనివాస్ రెడ్డి ఈశ్వర్ గౌడ్ సుధాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నేత సామేల్‌కు ఘనంగా నివాళి అర్పించిన నేతలు



**అమరచింత మే 1 (జనంసాక్షి) :** సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టి.యు.సి.ఐ జిల్లా అధ్యక్షుడు 30వ తేదీ అనారోగ్యంతో మరణించడం జరిగింది. శుక్రవారం రోజు సామేల్ అంతిమయాత్ర సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేజీ.రామచందర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ప్రారంభం నుంచే సామేలు పార్టీ వెంట ఉంటూ చివరిదాకా కొనసాగడం అర్షించదగ్గ విషయం అన్నారు. చిన్నప్పుడే పేదరికంతో కష్టాలు ఉన్న, కుటుంబం నడవడం ఇబ్బందిగా ఉన్న అవన్నీ లెక్క చేయకుండా సమాజం మారాలని, అసమానతలు పోవాలని లక్ష్యంతో కమ్యూనిస్టు పార్టీలో చేరి గ్రామంలో జరుగుతున్న అనేక పోరాటాలలో తన భాగస్వామ్యం ఉందని కొనియాడారు. ధనవంతులు అంటే చనిపోయే నాటికి కూడా ఆయన అసహించుకునేవాడని, సమాజం బాగు కోసం తమ పిల్లలు కూడా తమ వంతు పనిచేయాలనే తపన పడ్డా వ్యక్తి అని సామేల్ అన్నారు. కే.సూర్యం టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు, సిపిఎం జిల్లా నాయకులు మహమూద్ మాట్లాడుతూ పేదరికంలో మగ్గుతున్న, ఎన్ని కష్టాలలు ఉన్న కార్మిక వర్గం కోసం పట్టుదలతో పని చేస్తూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా,కార్మిక సంఘ నాయకులుగా సామేల్ ఎదిగారన్నారు. సామెల్‌కు ఘనంగా నివాళులర్పించారు.లెమ్యూయల్ రాజు, సత్యాబాబు, కే రాజన్న, జిఎస్ గోపి,అజయ్, రాజు, రవి , పి.అరుణ్ కుమార్, హనుమంతు,సి.రాజు, ప్రేమరత్నం, తదితరులు నివాళి అర్పించారు. ఈ అంతిమయాత్ర ఇంటి నుంచి స్మశాన వాటిక వరకు కొనసాగింది.

## గ్రామీణ నిరుపేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం



**కల్వకుర్తిరూరల్,మే 1,(జనంసాక్షి):** గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను అందించడమే తన లక్ష్యమని డాక్టర్ సుప్రియ అన్నారు. మహబూబ్నగర్ ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల నుండి ఆమె వైద్య వృత్తిలో ఎంబీబీఎస్ పట్టాను పొందారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల డీన్ కనకరాజు కనకరాజు చేతుల మీదుగా ఆమె మెడికల్ గ్రాడ్యుయేషన్ లో అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కాన్వకేషన్ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎస్వీఎస్ మెడికల్ కళాశాల ఫౌండర్స్ రామ్ రెడ్డి, వెంకట్రెడ్డి, కేజే రెడ్డి , కృష్ణారెడ్డి, సూపరిండెంట్ హరి ప్రసాద్ రెడ్డి,డీన్ కెపి జోషి,చైర్మన్ కనకరాజు, ప్రొఫె సర్ ఎంవిరెడ్డి. మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు. గ్రామీణ ప్రాంతా ల్లోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యంగా వైద్యులు సేవలు కొనసాగించాలని వారు పేర్కొన్నారు. డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ చినతనం నుండే తనకు డాక్టర్ కావాలని కోరిక ఉండేదని తాను అనునిత్యం పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ సుప్రియ అన్నారు.తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులు కే వెంకటయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అయిన తన తల్లి అలివేలు కు మంచి పేరు తీసుకువచ్చేలా వైద్య సేవలను కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సీనియర్స్ సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్, అంజన తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీలో బంగారు చోరి



**పెబ్బేరు మే 1 (జనంసాక్షి) :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో గణేష్ కాలనీలో శుక్రవారం సాయంకాలం బంగారు దొంగతనం జరిగినట్లు ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. కాలనీకి చెందిన టీవీ 5 విలేకరి విజయుడు ఇంట్లో అదేకుంటున్న ఆర్టీసీ డ్రైవర్ నవీన్ కుమార్ ఇంట్లో చోరీ జరిగింది బంధువులు సాయంకాలం ఇంటికి వచ్చి చూడ గా తలుపులు తెరుచుకోవడం పై అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై వెంకటేష్ గౌడ్ పోలీస్ బృందంతో ఇంట్లో పరిసరా లన్నీ సోదచేశారు. బీరువాలో ఉన్న మూడుతురాలపైగా చోరీ గురైందని, అదేవిధంగా కొంత నగదు కూడా అపహ రించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. రాత్రి 9 గంటల వరకు క్లూస్ టీం రప్పించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు. జర్నలిస్ట్ కాలనీలో పట్టపగలు దొంగతనం జరగడంతో ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**ఉర్కొండ మే 01, (జనంసాక్షి) ;** ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాషా అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో లబ్ధిదారుడు జీవనాచారి ఇందిరమ్మ గృహ ప్రవేశం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. గృహప్రవేశం నిర్వహించిన జీవనాచారికి కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, ఉప సర్పంచుల మండల అధ్యక్షుడు పోలేరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది నారాయణ మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

## మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దాం

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు**
**- రెపరెపలాడిన అరుణ పతాకం**



**తెలకపల్లి,మే01, (జనంసాక్షి) :** మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని నాగర్ కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధంపర్వతాలు అన్నారు. శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని నెహ్రూ చేస్తాలో మేడే సందర్భంగా సిఐటియు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కల్పించాలని కార్మికులు పెట్టుబడిదారుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. ఆ పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని అన్నారు.నేడు కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారం, పని గంటల పెంపు, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.భారతదేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని, 12 గంటల పని దినాలను తీసుకురావడం దుర్మార్గమైన విధానమని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయడం ద్వారా కార్మికులపై మరింత శ్రమదోపిడీ పెరుగుతుందని తెలిపారు. పనిగంటల పెంపు, సమ్మె హక్కు హరించడం, తక్కువ వేతనాలతో పని చేయించడం వంటి చర్యల ద్వారా కార్మికులపై ఒత్తిడి పెరుగుతోందని, ఈ పరిస్థితుల్లో కార్మికులు, కర్షకులు, సామాజిక ప్రజా సంఘాలు కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు తో పాటు సిపిఎం మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, ఏం విజయ్ గౌడ్, సిపిఐ జిల్లా నాయకులు కేశవులు గౌడ్, శంకర్ గౌడ్, అంజి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు వ్యాకాస జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, జగదీష్, లింగుస్వామి, లక్ష్మయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నెముక కార్మికుడు



**తూప్రాన్ మే 1(జనంసాక్షి):** దేశానికి వెన్నెముక కార్మికులని రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి తెలిపారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని కార్మికుల సంఘాలతో కలిసి జండా ఆవిష్కరణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ ప్రతాపరెడ్డి కార్మికులను శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘ నాయకులు దేశానికి వెన్నెముక లాంటిదని అన్నారు నాడు జరిగిన ఈ ఉద్యమానికి మద్దతుగా అప్పటి నుంచి మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు మే డే వేదికగా మారింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలూ, నిరసన ప్రదర్శనలూ చేపట్టడం పరిపాటైంది. 1923 నుంచి ఇండియాలో 'మే డే'ను పాటించా రని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్, చెలిమెల రాములు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘుపతి ప్రభాకర్ రెడ్డి కొక్కొండ కాశిరెడ్డి పోతురాజు ధనరాజ్ బుక్క విజయకుమార్ సతీష్ చారి బజారు చక్రవర్తి నాగేంద్ర కార్మిక సంఘ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో 8 ఎకరాల మొక్కజొన్న పూర్తిగా దగ్ధం

**- నష్టపరిహారం అందించాలని రైతుల కంట కన్నీరు**



**బెజ్జంకి,మే 01,(జనంసాక్షి):** మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం సుమారు ఐదు గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన చెల్కల కొండల్ రెడ్డి (2ఎకరాలు),చెల్కల ప్రతాప్ రెడ్డి (2ఎకరాలు),కేశవ రెడ్డి (3ఎకరాలు), సుదగోని రాజయ్య (1ఎకరం,వెదిర రాజయ్య కౌలు రైతు)లకు చెందిన మొత్తం 8 ఎకరాల మక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది.అకస్మాత్తుగా చెలరేగిన మంటలు క్షణాల్లోనే పొలమంతా వ్యాపించి,కోతకు సిద్ధమైన పంటను పూర్తిగా కాల్చివేశాయి.ఈ ఘటనతో రైతులకు లక్షల రూపాయల నష్టం సంభవించి, కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో పడిపోయాయి.సమాచారం అందుకున్న తహసిల్దార్ శ్రీకాంత్, సర్పంచ్ బిగుల మోహన్, రైతులతో పాటు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించనున్నట్లు తహసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు, రైతులు వేడుకుంటున్నారు.పంట బీమా,వ్యవసాయ సహాయ పథకాల ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం అందించాలని రైతులు తీవ్ర దుఃఖంతో కోరుతున్నారు.

## విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొన్న కౌన్సిలర్ రాము



**వెల్దండ మే 01 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి, శివుడు , పోచమ్మ మైసమ్మ విగ్రహాల ప్రతిష్ట ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సందర్భంగా.. విగ్రహాల ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నేత పాపిశెట్టి రాము ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వంశీకృష్ణ శర్మ, రాఘవశర్మ, కృష్ణతేజ శర్మ, సూరజ్ శర్మ, భరత్ కుమార్ శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఆర్టిసీ కార్మికులకు అండగా నిలిచిన ప్రభుత్వం

**- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

**మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 01(జనంసాక్షి):** ఆర్టీసీ కార్మకులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. ఐఎన్బీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జెండాను డీసీసీ ఆధ్యక్షులు ఆవిష్కరించారు.. ఆనంతరం డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులకు 11 శాతం ఫిట్మెంట్ ప్రకటించినట్లు తెలిపారు. అదే విధంగా ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయడంపై మంత్రులు, అధికారులతో కూడిన కమిటీని నియమించినట్లు తెలిపారు. అర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలకు పచ్చజెండా ఊపినట్లు తెలిపాడు. బకాయిల చెల్లింపులు, పెండింగ్లో ఉన్న పీఎస్, సీసీఎస్ బకాయిలను చెల్లించడానికి, 2021 2025 వేతన సవరణ బకాయిలను పరిష్కరించడానికి అంగీకరించినట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేయడంతోపాటు మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో



టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి పార్షవర్ధన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, డిప్యూటీ మేయర్ ఎం.సురేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బి.మధుసూదన్ రెడ్డి, కోశాధికారి రాజేందర్ రెడ్డి మీడియా సిల్ కన్వీనర్ సిజే బెనహర్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాములుయాదవ్, రామ్మోహన్, విజయ్ బాబు, శ్రీనివాసులు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. అదే విధంగా డీసీసీ ఆధ్యక్షులు తదితరులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, విద్యుత్ 327 యూనియన్, మున్సిపల్ కార్యాలయం ఇవరణలో జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు.

# ముస్సిపల్ కార్మికుల సేవలు ఎనలేనివి

**- 40వ డివిజన్ కార్పొరేటర్ సీబీశ్రీ పూజిత**
**- మేడే సందర్భంగా కార్మికులకు ఘన సన్మానం**




**మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 01(జనంసాక్షి):** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల సేవలు ఎనలేనివని 40వ డివిజన్ కార్పొరేట ర్ సీబీశ్రీపూజిత అన్నారు. మేడే సందర్భంగా శుక్రవారం 40వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో పలువురు మున్సిపల్ కార్మికులను కార్పొరేటర్ సిబి రీపూజిత శాలువాలతో ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సీబీ పూజిత మాట్లాడుతూ ఎండనక, పగలనక మున్సిపల్ కార్మికులు నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజలకు తమవంతు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సేవలు అమోఘమని అన్నారు. మున్సిపల్ కార్మికులను సన్మానించుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు డివిజన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఎల్లప్పుడూ నావంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో ఘనంగా మేడే వేడుకలు



**వెల్దండ మే 01 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 140వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని భవన కార్మిక సంఘం అధ్యక్షుడు భీమరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం, తాపీ మేస్త్రి, వ్యవసాయ రైతు సంఘం, ఆటో యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో అధ్యక్షుడు భీమరాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం బొల్లంపల్లి భవన కార్మిక సంఘంతో కలసి చల్లపల్లి గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రామిక, కర్షక,కార్మిక రెక్కల కష్టం వెలకట్టలేనిదని, వారి త్యాగం అసమానమైనదని, తమ శ్రమతో దేశ ప్రగతికి బాటలు వేస్తున్నారన్నారు. కార్మికుల పేరు మీద పార్టీ పెట్టిన ఘనత అంబేద్కర్ కే చెందుతుందని, కార్మికుల కోసం రాజ్యాంగంలో అనేక చట్టాలను చేర్చి కార్మికుల హక్కులకు అంబేద్కర్ రక్షణ కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, రాఘవేందర్, రామకృష్ణ, నాయకులు పగడాల వెంకటేష్, జగదీశ్వర్, రామాంజనేయులు,మరియు కమిటీ సభ్యులు పోలే అంజయ్య, దార్ల యాదయ్య, ఎర్ర జంగయ్య, కొమ్ము ఈశ్వర్, పకాడీ మహేష్, పోలే చక్రవర్తి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కేటీ దొడ్డి మే 1(జనంసాక్షి) :** మండలంలోని కొండాపురంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాని ఏపీఎం చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు పక్షపాతని, పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని కోరారు. ధాన్యంలో తేమ శాతం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తామని ఆయన వెల్లడించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు, తూకం యంత్రాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ శేఖర్ రెడ్డి గోవిందు రెడ్డి యుగంధర్ సిబ్బంది, మహిళా సంఘం ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు

# కార్మికుల త్యాగంతోనే అభివృద్ధి



**వడ్డేపల్లి మే 01(జనంసాక్షి) :**
ఫ్యాక్టరీలు, కంపెనీల్లో కార్మికులు చేసే శ్రమ వల్లనే అభివృద్ధి జరిగింది అని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. మే డే సందర్భంగా శుక్రవారం వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్ లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి మేడే ను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులు ఎన్నో కష్టాలు అనుభవించి చాలి చాలని కూలీలతో బతుకు ఈడ్చినా సంఘటనలు ఉన్నాయని, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఎందరో కార్మికులు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు కూడా ఉన్నాయన్నారు. అలాంటి కార్మికుల త్యాగం నుండే మే డే పుట్టిందని అలాంటి మేడేను ఘనంగా జరుపుకోవటం, కార్మికుల విజయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా కార్మిక సంఘాల నాయకులు కూలీలు పాల్గొన్నారు

# రాంరెడ్డిపల్లిలో ఘనంగా వీర నాగమ్మ పండుగ

**- ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



**ఉర్కొండ మే 01, (జనంసాక్షి) ;** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ మహబూబ్నగర్ అధ్యక్షులు మాజీ మంత్రి డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ వీర నాగమ్మ పండుగ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలకు అన్ని శుభాలే జరుగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేల ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ గోపాల గుప్తా, మాజీ ఎంపీపీ రాధా జంగయ్య, తాజా మాజీ సర్పంచులు, శేఖర్ యాదవ్ ,కృష్ణ గౌడ్, సుదర్శన్, శ్రీను, మాజీ ఎంపిటిసి వెంకటేష్, ఉప సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

**మిడ్జిల్, మే 1(జనంసాక్షి) :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. మే డే అంటే ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కార్మికుల పోరాటాలు 8 గంటల పని దినాల కోసం చేసిన త్యాగాలను స్మరించుకునే రోజుగా కార్మిక సంఘాలు భావిస్తారు. కార్మికుల హక్కులను శ్రమను కార్మిక సంఘాలు ఈరోజు స్మరించుకుంటూ. ఈ పండుగను అంతర్జాతీయ సంఘీభావానికి, కార్మిక శక్తికి ముఖ్యమైన రోజుగా గుర్తించారు. కార్మికుల హక్కల కోసం ఎందరో మహనయులు హక్కుల పోరాట దినం 1886 లో చికాగో కార్మికులు తమ విలువైన నెత్తురును చిందించి ఎనిమిది గంటల పని దినముల హక్కులను సాధించారు 137 సంవత్సరాల క్రితం సాధించుకున్న 8 గంటల పని దినం నిత్యం ఉల్లంఘనకు గురవుతూ నేడు పబ్లిక్ ప్రైవేట్ రంగ సంస్థలు ఇంకా అదనపు విలువను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ప్రైవేట్ రంగ సంస్థలపై కార్మికుల దోపిడి అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్మిక సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

**- ఐఎఫ్టియు ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**




**మల్దకల్ మే 1(జనంసాక్షి) :** చికాగో అమరవీరుల,మేడే స్ఫూర్తితో కార్మికులకు నష్టం చేసే లేబర్ కొడ్స్ రద్దుకై పోరాడుదాం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. ప్రసాద్ అధ్యక్షతన ఎల్కూరు గ్రామంలో ఐఎఫ్టియు జెండా ఆవిష్కరణ చేశారు. 140 మే డే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య గద్వాల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మల్దకల్ మండలము ఎల్కూర్ గ్రామంలో జెండా ఆవిష్కరణ అనంతరం కార్యాలయంలో మేడే సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎల్కూర్ గ్రామ సర్పంచ్ వినోద్, ఆంజనేయులు, శ్యామసుందర్,జిల్లా అధ్యక్షులు బిరేల్లి దానయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రసాద్ అధ్యక్షులు లక్ష్మన్న, బిసన్న,తదితరులు పాల్గొన్నారు.

# నందిన్నెలో కో హార్ట్ ఫౌండేషన్ అవగాహన

**కేటీదొడ్డి, మే 01 (జనంసాక్షి) :** బాలల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి సరైన దిశానిర్దేశం చేసినప్పుడే వారు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని కో హార్ట్ ఫౌండేషన్ ఆపరేషన్ హెడ్ పి.ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని నందిన్నె గ్రామంలో 14 నుండి 18 ఏళ్ల వయస్సు గల బాలబాలికలతో నిర్వహించిన 'ఫోకస్డ్ గ్రూప్ డిస్కషన్' (FGD) కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ.. పిల్లలు పాఠశాలలకు దూరం కావడానికి గల కారణాలు, వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య ఇబ్బందులు, సామాజిక సవాళ్లపై నేరుగా వారితోనే చర్చించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎంతో ధైర్యంగా తమ సమస్యలను, పాఠశాలల్లో కావాల్సిన కనీస వసతుల గురించి వివరించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఉన్నత చదువుల పట్ల వారికి ఉన్న ఆసక్తిని గమనించి, కెరియర్ గైడెన్స్ పై ప్రత్యేక అవగాహన కల్పించామని పేర్కొన 23 గ్రామ పంచాయతీ లిజనింగ్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ.. గత నెల రోజులుగా మండలంలోని 23 పంచాయతీలు, వాటి అనుబంధ గ్రామాల్లో లోతైన సర్వే నిర్వహించామన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన ప్రతి అంశాన్ని గూగుల్ ఫామ్స్ ద్వారా విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. నేటి చర్చ ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా బాలల సాధికారతకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి జి. సుదర్శన్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సర్వేలు నిర్వహించడం వల్ల



క్షేత్రస్థాయి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, ఇది ప్రభుత్వానికి కూడా ఎంతో తోడ్పడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, ఫౌండేషన్ సభ్యులు రాఘవేంద్ర, బేబీ, మెహరున్నీసా బేగం, పరిమళ మరియు గ్రామ బాలబాలికలు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం మే షీ టీమ్స్

**కృష్ణ, మే 1 (జనంసాక్షి):** మహిళల భద్రత పై కృష్ణ మండల పరిధిలోని కృష్ణ, గుడ్డెబలూర్, కున్సి, గ్రామాలలో షీ టీమ్ పోలీసులు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద



ర్భంగా గ్రామ ప్రజలకు మహిళలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ చురుకుగా పనిచేస్తున్నాయని తెలిపారు. షీ టీమ్ సిబ్బంది చేన్నప్ప, బాలరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా జీవించడానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎవరైనా మహిళలను వేధించడం, శారీరకంగా లేదా మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం వంటి ఘటనలు గమనించిన వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాంటి ఘటనలను అరికట్టేందుకు 87126 70398 హెల్ప్‌లైన్ నంబర్‌కు వెంటనే ఫోన్ చేయాలని, అందిన ఫిర్యాదులపై గోప్యత పాటిస్తూ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళలపై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు వంటి అంశాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో మహిళల భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉప సర్పంచ్, మహిళలు, యువత, పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి ఫిల్టర్ వాటర్ ప్లాంట్ వితరణ

**మల్దకల్ మే1(జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దాదాపు రూ.లక్ష విలువచేసే ఫిల్టర్ వాటర్ ప్లాంటును శుక్రవారం భక్తులు బహూకరించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహల్లాద రావు, కార్యనిర్వాణాధికారి సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఫిల్టర్ వాటర్ ప్లాంట్ కు పూజలు చేసి ప్రారం



భించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు ఫిల్టర్ వాటర్ ద్వారా మెరుగైన ఆరోగ్యం కొరకు ఫిల్టర్ వాటర్ అందజేసినట్లు దాతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరేష్, మనోహర్,వీరారెడ్డి,విజయ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఐక్యత, పోరాటాలకు స్ఫూర్తి

**మల్దకల్ మే 1(జనంసాక్షి):** మేడే అంటేనే కార్మికుల ఐక్యతకు పోరాటాలకు స్ఫూర్తి అని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి సునీత అన్నారు. 140వ మే డే సందర్భంగా శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలో జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడి సాధించుకున్న ఫలితమే నేటి మేడే అని అన్నారు. పోరాటాల ద్వారా తమకు రావలసిన న్యాయమైన హక్కులను పోరాడి సాధించుకున్న నాటి కార్మికుల స్ఫూర్తితో నేడు దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ భద్రత కనీస వేతనాలు పని ప్రదేశాలలో సౌకర్యాలు సంపదలో వాటా వంటి హక్కుల కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు.లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేయడం అంటే అది ఒక చట్టాన్ని వ్యతిరేకించడం కాదని కార్మిక వర్గ భవిష్యత్తును కాపాడుకోవడం చేసే ఉద్యమమని అన్నారు. కార్మికుల హక్కులు బలహీనమైతే ప్రజాస్వామ్యం కూడా బలహీనమవుతుందని కార్మిక వర్గ హక్కులు పరిరక్షించబడినప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హమాలీలు సామేలు,గంగన్న, పాగుంట,ఆశా కార్యకర్తలు నరసమ్మ, కాంతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థంతో ఉచిత గ్రైండర్లు మంచినీటి వసతి



**మాగనూర్ (జనంసాక్షి):** భక్తుల సౌకర్యార్థం ఉచిత గ్రైండర్లు, మంచినీటి వసతి. మాగనూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మక్తల్, మాగనూరు, కృష్ణ మండల ఆర్యవైశ్య సంఘాల సహకారంతో భక్తుల సౌకర్యార్థంతో ఉచితంగా పూర్ణం రుబ్బే 3 గ్రాండర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూర్ణం రుబ్బే కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పప్పు, బెల్లము గ్రైండర్ లో వేసుకొని స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం గ్రైండర్లను ఏర్పాటుచేసిన మక్తల్ వాసవి క్లబ్, మక్తల్,మగనూర్,కృష్ణ మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎండలు తీవ్రంగా ఉన్నందువలన సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు కూడ చల్లని త్రాగునీరు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాగనూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓబుల్ శెట్టి రవికుమార్, కృష్ణ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమ ప్రకాష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కోశాధికారి తాళంపల్లి పవన్,మాగనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు కృష్ణ, మక్తల్ ఆర్య వైశ్య సంఘము సభ్యులు బిలకంటి శ్రీనివాస్, తాళంపల్లి అనిల్ కుమార్, భక్తులు చిన్నారులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధననే ఉన్నత శిఖరాలకు నాంది

**- మన అభివృద్ధి సమాజ సేవకు ఉపయోగపడాలి**

**- బార్ అసోసియేషన్ అధ్యక్షునికి మాజీ మంత్రి అభినందనలు**

**వనపర్తి రూరల్, మే 01, (జనంసాక్షి) :** పానగల్ మండలం గోప్లాపూర్ గ్రామానికి చెందిన మిద్దె.సుదర్శన్ హైదరాబాదులోని రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...... మన మండలం నుండి హైదరాబాద్‌లో వృత్తిరీత్యా స్థిరపడి ఉన్నత స్థానమైన బార్ అసోసియేషన్ అధ్య



క్షులుగా ఎన్నిక కావడం మనకు గర్వకారణం అని అన్నారు. జీవితములో ఉన్నతంగా ఎదిగిన తర్వాత పుట్టిన ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూనే సమాజ సేవకు అంకితం కావాలని కోరారు. న్యాయవాద వృత్తిలో ఉన్నత స్థాయిలో సుదర్శన్ రాణించాలని ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల.అశోక్ ఉన్నారు.

# పెబ్బేర్ ఎస్సైను సన్మానించిన బిఆర్ఎస్

**పెబ్బేరు ఏప్రిల్ మే1 (జనంసాక్షి) :** పెబ్బేరు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వి. దిలీప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం పెబ్బేరు నూతన ఎస్సై వెంకటేష్ గౌడ్ ను సన్మానించారు. పార్టీ శ్రేణులు కలిసి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో శాంతి



భద్రతలను కాపాడాలని, నిస్పక్ష పాతంగా పని చేయాలని,అత్యంత నిబద్ధతతో, సమర్థతతో, శ్రద్ధతో విధులు నిర్వర్తించి జిల్లా పోలీసు వ్యవస్థకు విశేష సేవలు అందించాలని కోరారు. భవిష్యత్తులో ఇదే నిబద్ధతతో, విజయవంతమైన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దుల సాయినాథ్, పబ్బా శేఖర్ గౌడ్ ,సాయిరెడ్డి ,రామన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఎం రాములు, వసంత్, గోవర్ధన్ రెడ్డి ,సిద్ధిరాములు, మహేష్, బీసన్న, వెంకటేష్ ,కుమ్మరి సురేష్, బిందెల హనుమంతు, శేఖర్ ఆచారి, వెంకటరెడ్డి ,షేకుల శీను, పర్వతాలు,మోతే హనుమంతు ,సురేష్ పాల్గొన్నారు.

# సిపిఎం కౌన్సిలర్ కో ఆప్షన్ సభ్యులను అభినందించిన రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**అమరచింత (జనంసాక్షి) :** ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలించిన సిపిఎం 7వ వార్డు కౌన్సిలర్ చెన్నం శెట్టి మాదవి. ఏప్రిల్ 13న జరిగిన కో ఆప్షన్ ఎంపికలో సిపిఎం తరపున ఎన్నుకోబడ్డ కో ఆప్షన్ సభ్యులు యస్. అజయ్. యస్ డీ.షాజహాన్ బేగంలను శుక్రవారం అమరచింతకు వచ్చిన జాన్ వెస్లీ అభినందించి రానున్న రోజుల్లో ప్రజా సమస్యలను కౌన్సిల్ లో చర్చించడం మరియు ఉద్యమాల ద్వారా పోరాడి ప్రజా సమస్యలు పరిష్కరించడం లో ముందుండాలని సూచించారు స్థానిక సమస్యలపట్ల అప్రమత్తంగా ఉండి అను నిత్యం ప్రజా సమస్యలు తెలుసు కొని పరిష్కారం కొరకు కృషి చేయాలనీ ఆయన కోరారు.

# కన్నుల పండుగగా శ్రీనివాసుని కళ్యాణం

**మల్దకల్ మే 1(జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. దేవా



లయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, కార్యనిర్వహణాధికారి సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో కళ్యాణం చేయించిన దాతలు మల్దకల్ నాయక కృష్ణ దంపతులు, తాటికుంట వాస్తవ్యులు వీరం కుమార్ దంపతులు, తాటికుంట పళ్ళ అయ్యప్ప శెట్టి దంపతులు కళ్యాణం జరిపించగా వేదమంత్రాలతో ఆలయ అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ కళ్యాణం జరిపించిన వారికి శేష వస్త్రంతో సన్మానించి స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం జరిగింది.

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లాలో మొత్తం 479మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు**
**- అభ్యర్థులు హాల్ టికెట్‌లోని సూచనలను పక్కాగా పాటించాలి**
**- సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 1 (జనంసాక్షి):** నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం కూడా లేకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 479మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే ఒక పరీక్ష కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పరీక్షా కేంద్రంలో సిఎస్, అబ్జర్వర్లు, ఇతర సిబ్బందితో పాటు తహసిల్దార్ స్థాయి అధికారులు, ఎస్సై, ఒక గన్మెన్, నలుగురు కానిస్టేబుల్స్‌తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద163 బి.ఎన్.ఎస్ సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. .పరీక్ష కేంద్రం వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరఫున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాథమిక వైద్యం, అంబులెన్స్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు సూచనలు సలహాలు అందించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, చేతి గడియారాలు, బ్లూటూత్ పరికరాలు, బ్యాగులు, కాలిక్యులేటర్లు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు. పరీక్ష మధ్యాహ్నం



2 గంటల నుంచి 5:.00 గంటల వరకు ఉంటుంది.

పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనువదించడం జరుగుతుంది. అభ్యర్థులు మధ్యాహ్నం 1:30 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.ఫోటో ఐడి ప్రూఫ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకువెళ్ళాలి. మడమలు తక్కువగా ఉన్న చెప్పులు ధరించాలి. షూస్ ధరించకూడదు. మెడలో గొలుసులు, ఉంగరాలు, చెవి కమ్మలు, ముక్కు పుడకలు వంటి లోహ ఆభరణాలు ధరించకూడదు. మధ్యాహ్నం 1:30 తర్వాత లోనికి అనుమతించరు. అడ్మిట్ కార్డు, ఫోటో ఐడి ప్రూఫ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకువెళ్ళాలి అని సూచించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం

**- మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్**

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** రాష్ట్రంలోని ప్లాట్ల యజమానులకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) ఫీజుల చెల్లింపులపై ఏకంగా 25 శాతం భారీ రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం బుధవారం కీలక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఈ మేరకు జీవో నంబర్ 131ను విడుదల చేశారన్నారు.ఎల్ఆర్ఎస్ -2020 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లాట్ యజమానులకు ఈ వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం.. 2026 మే 1 నుంచి జులై 31వ తేదీ వరకు మూడు నెలల కాలంలో ఫీజు చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేసిందన్నారు. సాధారణ మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా పెద్ద ఊరటనిస్తూనే, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్క రించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదనీ ఈ అరుదైన అవకాశాన్ని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకొని తమ ఆస్తులను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ సూచించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వేల సంఖ్యలో ఉన్న ప్లాట్ల యజమాను



లకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనున్నదన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు మండల కార్యదర్శి గౌరీ**



**వెల్దుర్తి మే 1 (జనంసాక్షి) :** కార్మిక చట్టాలను అమలు చేసే వరకు ఉద్యమం తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యు డు మహేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం వెల్దుర్తి ఉమ్మడి మండలంలో హమాలీలు పంచాయతీ నిర్మాణ నిర్మాణ కార్మికులకు కలిసి ప్రపంచ మేడే ను పురస్కరించుకొని జెండాలాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ కార్మిక చట్టాలను మార్చి వర్గ దోపిడీకి ఆద్యం పోస్తున్న రాజకీయ పార్టీలను పాతరవేస్తామని కార్మికులంతాఐక్యంగా ఉండి పోరాటం చేసి కార్మిక చట్టాలను మారుస్తున్న ప్రభుత్వాలను కూలదోయడానికి ముందుకు రావాలని ఆయన అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు శ్రమదోపిడి ఎక్కువై కార్మికులను నడ్డి విరుస్తున్నారని అన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. పనిచోట భద్రత లేదన్నారు. పనిగంటలు కూడా పెంచుతామనడం సమంజసం కాదన్నారు. శ్రమ శక్తిని ఆదరించి శ్రామికులను గౌరవించినప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు. సకల జనులకు ఉపాధి దొరికి అందరూ హాయిగా ఉన్నప్పుడే దేశం బాగు పడుతుందని అన్నారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కంపెనీల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గౌరీ పలు శాఖల కార్మిక నాయకులు పాల్గొన్నారు

## ఆపరేషన్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం



**వెల్దండ మే 01 (జనంసాక్షి) :** మాడ్గుల మండల పరిధిలోని అందుగుల గ్రామానికి చెందిన పోతులపల్లి రాజు సోదరి జ్యోతి అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇట్టి విషయం ఉప్పల వెంకటేష్ గారి కి మాడుగుల BRS నాయకులు చిత్తాపురం అనిల్ తెలియజేయగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ గారు 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ సర్పంచ్ అంబాల జంగయ్య ఆమనగల్ pacs చెర్మెన్ గంప వెంకటేష్ ,ఎతీం నాయకులు విరబొమ్మ బుచ్చిబాబు గ్రామస్తులు ఉన్నారు.

## ఆపద సమయంలో మన ధైర్యం ఉండాలి : మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**వీపనగండ్ల మే 02 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బాబు రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన విషయం తెలిసిందే.విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బాబు రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు.అమ్మలేని లేటు కూర్చొని ఇలాంటి ఆపద సమయంలోనే మనోధైర్యం ముఖ్యమని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.గ్రామ సర్పంచ్ బాలరాజు యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి,నారాయణ శెట్టి, నరసింహ, మురళీధర్ రెడ్డి, తిరుపతయ్య,వెంకటేశ్వర్లు, కరుణాకర్ తదితరులు బాబు రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## నీట్ (యూజీ) 2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- పరీక్షకు హాజరుకానున్న 2,772 మంది అభ్యర్థులు**
**- అభ్యర్థులు మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి ప్రతినిధి,మే 01 (జనంసాక్షి) :** జిల్లాలో మే 3 న (ఆదివారం)న నిర్వహించనున్న నీట్ (యూజీ) 2026 పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లా పరిధిలోని 8 పరీక్షా కేంద్రాలలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.




**అభ్యర్థులు వెంట తీసుకు రావాల్సినవి :** ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు, ఆధార్ / పాన్ / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో, స్వచ్ఛమైన నీటి బాటిల్ మాత్రమే

**విద్యార్థులు పాటించాల్సిన సూచనలు :** మధ్యాహ్నం 1:30 గంటల సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రం లోనికి చేరుకోవాలి, తేలికపాటి దుస్తులు ధరించాలి, స్లిప్పర్లు లేదా తక్కువ ఎత్తు ఉన్న చెప్పులు మాత్రమే ధరించాలి, ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి, పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి

**నిషేధిత వస్తువులు :** భారీ డిజైన్‌లు, పెద్ద బటన్లు, బహుళ పొరల దుస్తులు ధరించరాదు, షూస్, బూట్లు, హైహీల్స్ ధరించరాదు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు తీసుకురావద్దు, బ్యాగులు, పర్సులు, బెల్టులు, నగలు ధరించరాదు, స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు, ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు.

అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రానికి సంబంధించిన చిరునామాను ముందురోజే ధృవీకరించుకుని, సమయానికి కేంద్రానికి చేరుకునేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు సహకరించాలని కలెక్టర్ కోరారు.